క్లుప్తంగా

బీఎన్ఎస్ఎస్ సవరణలపై లేఖ

ఖమ్మంలీగల్: బీఎన్ఎస్ఎస్‌లో పలు నిబంధనలు ప్రజలకు తక్షణ న్యాయం అందడంలో అడ్డంకిగా మారినందున గతంలో తాము లా కమిషన్‌కు పంపిన ప్రతిపాదనలు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీకి వెళ్లాయని ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ అధ్యక్షుడు తాళ్లూరి దిలీప్‌చౌదరి తెలిపారు. తాజాగా మరో లేఖను హోంశాఖ డిప్యూటీ సెక్రటరీకి పంపించామని వెల్లడించారు. కాగా, ప్రతిపాదనలకు సీనియర్ కౌన్సిల్ స్వామి రమేశ్‌కుమార్, జేఏసీ చైర్మన్ బిచ్చల తిరుమలరావు, మాజీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు మద్దతు ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎక్కల సుబ్రహ్మణ్యం, తెల్లకుల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోరం జన్మదిన వేడుకలు

కామేపల్లి: ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన కొత్తలింగాల శ్రీ కోటమైసమ్మతల్లి దేవాలయంలో పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, లక్ష్మయ్య, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు వినతి

ఖమ్మం మామిళ్లగూడెం: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాను సోమవారం ఢిల్లీలో కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ ఆర్గనైజర్, ఆంధ్ర, తెలంగాణ అబ్జర్వర్ కొంపల్లి ప్రభుదాస్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవరావు మాట్లాడుతూ.. జిల్లాలో పేదలపై జరుగుతున్న ఎస్సీ అట్రాసిటీ కేసులపై ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా తప్పుడు సమాచారాలు ఇస్తున్నట్లు ఆరోపించారు. వినతి అందించిన వారిలో గుండెల దేవరాములు, పతంగి లింగయ్య, బొడ్డుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

రఘునాథపాలెం: మండలంలోని లచ్చిరాంతండా మాజీ సర్పంచ్ బాబిచంద్ ఇటీవల మరణించగా సోమవారం ఆయన దశదిన ఖర్మకు పలువురు నేతలు హాజరై నివాళులర్పించారు. మాజీ మంత్రి పువ్వాడ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వీరు నాయక్‌లతో పాటు గుత్తా రవి, మాధంశెట్టి హరిప్రసాద్, పిన్ని కోటేశ్వరరావు, నున్నా శ్రీనివాసరావు, లక్ష్మణ్ నాయక్, జానా, నరసింహారావు, బాలాజీ తదితరులు హాజరై మాజీ సర్పంచుల సంఘం, మండల పార్టీ తరఫున మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, రాంబాబు, కృష్ణ, నాగేశ్వరరావు, బాల, దేవా, కిషన్, శ్రీకాంత్, తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై కళాజాత ప్రారంభం



ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ కళావతిబాయి

ఖమ్మంవైద్యవిభాగం: జిల్లాను హెచ్ఐవీ రహిత జిల్లాగా మార్చేందుకు ఐఈసీ కళాజాత ప్రోగ్రామ్‌ను డీఎంహెచ్ఓ డాక్టర్ బి.కళావతి బాయి సోమవారం స్థానిక పాత బస్టాండ్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా హెచ్ఐవీపై అవగాహన పెంచేందుకు ఖమ్మం జిల్లాలో పలు ప్రధాన కూడళ్లలో 10 రోజులపాటు కొనసాగుతాయని తెలిపారు. అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ పి వెంకటరమణ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్ సభ్యులు నాగయ్య, మహమ్మద్ అలీ, రామకృష్ణ, వీరయ్య, జాగృతి స్వచ్ఛంద సేవ సంస్థ, అప్నా ప్లస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: చంద్రగ్రహణం నేపథ్యాన గ్రహణ దోశ పరిహారార్థం, దానాలు ఇవ్వడం కోసం సోమవారం భక్తులు ఆలయాలకు క్యూ కట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పరిహారాలు చెల్లించుకున్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఘాటి
వినోద	కొత్త లోక, మహావతార్ నరసింహ
సాయిరాం	మదరాసి
ఆదిత్య	ద కంజూరింగ్: లాస్ట్ రైట్స్
శ్రీనివాస	లిటిల్ హార్ట్స్, వార్ 2

- ఖమ్మంగాంధీచౌక్

బస్టాండ్.. ఖరాబ్!



బస్టాండ్‌లో ఏర్పడిన గుంత



మురుగు నీటితో అధ్వానంగా మారిన బస్టాండ్ ఆవరణ

అధ్వానంగా పాత బస్టాండ్ పరిసరాలు

- ఆవరణమంతా గతుకులు, గుంతలే
- మురుగు నిలిచి కంపు కొడుతున్న వైనం
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం జిల్లా ప్రజల ప్రధాన రవాణా కేంద్రమైన పాత బస్టాండ్ దుర్భర పరిస్థితుల్లో ఉంది. ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు లేకపోగా బస్టాండ్ ఆవరణమంతా మురుగునీటితో నిండిపోయి దుర్వాసనతో అధ్వానంగా తయారైంది. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. నిత్యం పాత బస్టాండ్‌కు వచ్చే వందలాది మంది ప్రయాణికులు ఈ మురుగు నీటిలో నడవలేక అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు.

గతుకులమయం..

పాత బస్టాండ్ ఆవరణమంతా చిన్నచిన్న గతుకులు, గుంతలు ఏర్పడ్డాయి. ఏ చిన్న వర్షం వచ్చినా నీరంతా బస్టాండ్ ఆవరణలో నిలిచిపోతుంది. దీంతో ప్రాంగణంలోకి బస్సులు వచ్చిన సమయాన ఆ నీరంతా పక్కనే ఉన్న ప్రయాణికులపై పడుతుంది. బస్టాండ్ ఆవరణ అంతా గతుకులు లేకుండా మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మురుగుతో ఇబ్బందులు..

బస్టాండ్ ఆవరణలో ఉన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు బస్టాండ్ ప్రాంగణం వైపే తమ వంట సామగ్రిను కడుగుతుండడంతో ఆ నీరంతా బస్టాండ్ ఆవరణలోకి చేరుతుంది. నీరు బయటకు పోయేలా డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతోనే ఈ సమస్య తలెత్తుతుందని స్థానికులు వాపోతున్నారు. ఆ మురుగునీటిలోనే బస్సులు, ప్రయాణికులు నడవాల్సి వస్తుండగా.. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



బస్టాండ్ ఆవరణలోని షాపింగ్ కాంప్లెక్స్ వద్ద అపరిశుభ్రత

పట్టించుకునేవారు లేక..

ఈ సమస్య గురించి బస్టాండ్ సిబ్బంది, అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ సమస్య ఉన్నప్పటికీ, కనీసం మురుగు నీరు బస్టాండ్ ఆవరణలోకి చేరకుండా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు మండిపడుతున్నారు. అధికారులు దీనిని సాధారణ సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయడం వల్ల రానున్న రోజుల్లో ఇది మరింత పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉందని వాపోతున్నారు.

వ్యాధుల భయం..

బస్టాండ్ ఆవరణలో పారుతున్న మురుగు నీరు లోతట్టు ప్రాంతాల్లో నిలుస్తుండడంతో దోమలు, ఈగలకు నిలయంగా మారింది. ఈ నీటి వల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే మురుగు నీటిని తొలగించి, బస్టాండ్‌ను శుభ్రం చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

మరమ్మతులు చేపట్టాలి..



నిత్యం వేలాది మంది ప్రయాణికులు, వందలాది బస్సులు వచ్చే ఖమ్మం పాత బస్టాండ్ ప్రాంగణం మరమ్మతులకు గురికావడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రాంగణంలోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలి. వర్షపు నీరు బయటకు పోయేలా మరమ్మతులు చేయించాలి.

– కె.శ్రీనివాస్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకుడు

‘స్థానిక’ ఎన్నికలపై అఖిలపక్ష సమావేశం



నేలకొండపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీఓ యర్రయ్య

నేలకొండపల్లి/రఘునాథపాలెం/తిరుమలాయపాలెం: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మండల ప్రాదేశిక నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ల తుది ముసాయిదా జాబితాపై సోమవారం మండల పరిషత్ కార్యాలయాల్లో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 9లోగా తెలపాలని, 10న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామన్నారు. ఈనేపథ్యాన నేలకొండపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఎం.యర్రయ్య మాట్లాడుతూ.. మొత్తం 18 ఎంపీటీసీలకు గాను 95 పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహసీల్దార్ వి.వెంకటేశ్వర్లు, నాయకులు వున్నం బ్రహ్మయ్య, కే.వీ.రెడ్డి, పాగర్తి సుధాకర్, అంజిని, నాగరాజు, శ్రీనివాసరావు, కొండలరావు, నాగేశ్వరరావు, నరేష్, సీతారాములమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే రఘునాథపాలెం ఎంపీడీఓ అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. మండలంలో ఒక జెడ్పీటీసీ, 13 ఎంపీటీసీ స్థానాలకు 81 పోలింగ్ బూతులు 40,790 మంది ఓటర్ల జాబితాను రూపొందించామన్నారు.సమావేశంలో ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెండెంట్ సుధాకర్ రెడ్డి, నాయకులు నవీన్‌రెడ్డి, ప్రసాద్, రవి, హరిప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తిరుమలాయపాలెంలో ఎంపీడీఓ సిలార్ సాహెబ్ మాట్లాడుతూ.. 100 పోలింగ్ కేంద్రాలతో పాటు ఓటరు జాబితా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సంస్థాగత ఎన్నికల సమీక్షలో కాంగ్రెస్ నేతలు

ఖమ్మంమయూరిసెంటర్: సంస్థాగత ఎన్నికలపై హైదరాబాద్‌లో గాంధీభవన్‌లో సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యాన హాజరై ఏఐసీసీ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్‌ను కలిసి జిల్లాలో పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నేతలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మహ్మద్ జావేద్, నాగండ్ల దీపక్‌చౌదరి, పుచ్చకాయల వీరభద్రం, వడ్డే నారాయణ, మొక్క శేఖర్‌గౌడ్, బొడ్డు బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ సమాచారం..

➡ ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరణ



ఫిర్యాదులు పరిశీలిస్తున్న కమిషనర్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కేఎంసీ కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో వచ్చే ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక బల్లేపల్లి ఎస్ఎఫ్ఎస్ పాఠశాల పక్క నుంచి కైకొండాయిగూడెం డొంక రోడ్డు వరకు ఉన్న 30 అడుగుల రోడ్డును 60 అడుగులకు విస్తరించొద్దని స్థానికులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. 60 అడుగులకు విస్తరిస్తే తమ గృహాలు, స్థలాలు కోల్పోతామని పేర్కొన్నారు.

➡ ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై సమీక్ష..

నగరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసరావు వార్డు ఆఫీసర్లతో సమీక్షించారు. డివిజన్ల వారీగా నిర్మాణాలు ఏఏ దశలో ఉన్నాయో వారిని అడిగి తెలుసుకున్నాక వీలైనంత త్వరగా ఇళ్లగ్రౌండింగ్‌ను పూర్తి చేయాలని సూచించారు.

➡ జీపీఓలుగా 21 మంది రిలీవ్..

గ్రామ పాలన అధికారులు(జీపీఓ)గా ఎంపికైన 21 మంది ఉద్యోగులు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి రిలీవ్ అయ్యారు. గత ప్రభుత్వం వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడంతో 25 మంది వీఆర్ఓలు, వీఆర్ఏలు కేఎంసీలో వివిధ హోదాల్లో విధుల్లో చేరారు. వీరిని ప్రస్తుత ప్రభుత్వం జీపీఓలుగా నియమించాలని తలంచి పరీక్ష నిర్వహించగా.. 21 మంది కేఎంసీ నుంచి రిలీవ్ అయ్యేందుకు ఆప్షన్ పెట్టుకున్నారు. ఈమేరకు 17 మంది వీఆర్ఓలు, నలుగురు వీఆర్ఏలను రిలీవ్ చేస్తూ కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య రిలీవ్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో రెవెన్యూ విభాగంలో బిల్లు కలెక్టర్ల కొరత తీరిందని అధికారులు భావిస్తుండగా.. కేఎంసీలో మళ్లీ ఉద్యోగుల కొరత వస్తుందేమోననే చర్చ జరుగుతుంది.

జేసీబీ ఆపరేటర్ల వేతనాలు పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న విక్రమ్

ఖమ్మం మామిళ్లగూడెం: జేసీబీ ఆపరేటర్లకు వేతనాలు పెంచాలని సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణు కోరారు. సోమవారం ఖమ్మం మంచికంటి భవనంలో జేసీబీ ఆపరేటర్స్ యూనియన్ అ –276 జిల్లా మహాసభలో వారు మాట్లాడారు. జేసీబీ డ్రైవర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన జీఓ ప్రకారం రూ.26 వేలు, 50 ఏళ్లు పైబడిన డ్రైవర్లకు పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జేసీబీ ఆపరేటర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోగా.. గౌరవ అధ్యక్షుడిగా వై.విక్రమ్, గౌరవ సలహాదారులుగా జిల్లా ఉపేందర్, ధరావత్ రాందాస్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కిట్టు, మహేష్, కోశాధికారిగా శంకర్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, కార్యదర్శిగా కోటి, శివ, కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

హామీల అమలుకు పోరాటాలు



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నేతలు

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళన తప్పదని, ప్రజల పక్షాన పోరాట కార్యాచరణను రూపొందించనున్నట్లు సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు హెచ్చరించారు. హామీల అమలుతో పాటు ఉపాధి హామీ పథకంలో తెచ్చిన సవరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (సీపీఐ అనుబంధం) ఆధ్వర్యాన సోమవారం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఆందోళనలో బాగం మాట్లాడుతూ.. హామీల అమలులో భాగంగా పింఛన్ల పెంపు గానీ, కొత్త పింఛన్ల ఇవ్వలేదని, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఆసరా పథకాలను అమలు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని సవరణ పేరుతో పేదలకు ఉపాధి లేకుండా చేసే ప్రయత్నం చేస్తుందని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, వ్య.కా.సం. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కర్ణకుమార్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు యర్రా బాబు, ఏపూరి లతాదేవి, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవింద రావు, బీ.జీ.క్లైమెంట్, జిల్లా కార్యవర్గసభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, సీహెచ్.సీతామహాలక్ష్మి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

పలువురు నేతలపై కేసు

రఘునాథపాలెం: ఖమ్మం కలెక్టరేట్ ప్రధాన గేట్ వద్ద అనుమతి లేకుండా గుమిగూడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన పలువురిపై రఘునాథపాలెం స్టేషన్‌లో కేసు నమోదైంది. సోమవారం మధ్యాహ్నం సమస్యల పరిష్కారం పేరుతో ఏఐటీయూసీ, ఏఎస్ఎం కార్యకర్తలు తోట రామాంజనేయులు, గాదే లక్ష్మీనారాయణ, సీపీఐ, ఎంఆర్‌పీఎస్ నేతలు బాగం హేమంతరావు, దండి సురేష్, తూరుగంటి అంజయ్య, కూరపాటి సునీల్‌లపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటలతో లాభాలు

- శాశ్వతంగా నిలిచిపోయేలా అభివృద్ధి పనులు
- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



వీ.వీ.పాలెం సభలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల, పక్కన అదనపు కలెక్టర్ శ్రీజ తదితరులు

ఖమ్మం అర్బన్/రఘునాథపాలెం: పత్తి వేశాం.. వరి సాగుచేస్తాం.. అంటూ రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా తక్కువ కూలీలు, తక్కువ ఖర్చుతో సాగయ్యే ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఆయిల్ పామ్, వక్క, జాజి, జాజిపత్రి వంటి పంటలతో లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెంలో రూ.3 కోట్లతో నిర్మించే వెనుకబడిన తరగతుల బాలుర వసతిగృహం, రూ.30 లక్షలతో నిర్మించనున్న పశువైద్యశాల భవనం, ప్రహరీ, ఖమ్మం 9వ డివిజన్ రోటరీనగర్‌లో రూ.66 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు, స్టార్మ్‌వాటర్ డ్రెయిన్ పనులకు మంత్రి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, ఖమ్మం మేయర్ పి.నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొనగా మంత్రి తుమ్మల మాట్లాడారు. వీ.వీ.పాలెంలో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాల పంపిణీ కోసం నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షిస్తానని తెలిపారు. అలాగే, జగ్యా తండాలో రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని చెప్పారు. ఎత్తిపోతల పథకాలు ఉన్న చోట్ల రైతులు ఆరుతడి పంటలు సాగుచేసి అధిక ఆదాయం పొందాలని సూచించారు. కాగా, అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించిన మంత్రి.. కొన్ని పనులకు గతంలో తాను శంకుస్థాపన చేసినా పూర్తికాక మళ్లీ ఇప్పుడు ప్రారంభిస్తుండడం బాధాకరమన్నారు. బీసీ వసతిగృహంలో ప్రస్తుతం ఉన్న 170 మంది విద్యార్థుల సంఖ్య వచ్చే ఏడాది 300కు చేరేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సన్యాసయ్య, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ యాకూబ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ పురందర్, మార్కెట్ చైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఆర్డీఓ నర్సింహారావు, ఎంపీడీఓ అశోక్‌కుమార్, తహసీల్దార్ శ్వేత, సొసైటీలు, ఆత్మ కమిటీల చైర్మన్లు రావూరి సైదబాబు, తాతా రఘురాం, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, పశువైద్యాధికారులు క్రాంతికుమార్, గంగాధర్, టి.కృష్ణ, సీఈఓ తిరుపతిరావు, పీఆర్ డీఈ చంద్రమౌళి, ఏఈ చిరంజీవి, ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్లు జాన్‌బీ, నాగుల్‌మీరా, కమర్తపు మురళి, నాయకులు మానుకొండ రాధాకిషోర్, కాపా ఆదినారాయణ, రావెళ్ల శ్రీనివాసరావు, సాధు రమేష్‌రెడ్డి, చావా నారాయణరావు, తుంపాల కృష్ణమోహన్, యరగర్ల పద్మ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం



ఖమ్మంఅర్బన్: రక్తదానం చేస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్/ఖమ్మంమయూరిసెంటర్: విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతి సభను ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యాన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎం.సాయిబాబు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నేడు భారతదేశం అమెరికా సామ్రాజ్యవాద చెప్పు చేతల్లో నడుస్తోందని, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాల్లో సంస్కరణలు తెస్తోందని విమర్శించారు. అలాంటి సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే రామకృష్ణకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. వర్ధంతి సభలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, బండి రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, బండారు రమేష్, మెరుగు సత్యనారాయణ, ఎంఏ.జబ్బర్, పిన్నింటి రమ్య, ఎస్.నవీన్ రెడ్డి, బోడపట్ల సుదర్శన్, వజినేపల్లి శ్రీనివాసరావు, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50మంది పార్టీ నాయకులు , కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు రక్తదానం చేయగా.. తలసేమియా బాధిత చిన్నారులకు అందిజేస్తామని వైద్యుడు సి. భారవి, కొల్లి అనుదీప్ తెలిపారు.అదేవిధంగా వైరా రోడ్డు రామకృష్ణ స్తూపం వద్ద నిర్వహించిన వర్ధంతి సభలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, వై.విక్రమ్ పాల్గొని నివాళులర్పించారు.

‘కాంగ్రెస్ పాలనలో అన్నీ మోసాలే...’

ఖమ్మం మామిళ్లగూడెం: మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ హామీని అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి విమర్శించారు. ఖమ్మం జెడ్పీ సెంటర్‌లో సోమవారం బీజేపీ ఆధ్వర్యాన నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. మోసపూరిత ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ఇప్పుడు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసిందని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ తాజా వర్షాలతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు, నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అనంతరం కలెక్టరేట్‌కు ర్యాలీకి వెళ్లి వినతిపత్రం అందజేశారు. నాయకులు గెంటెల విద్యాసాగర్, సన్నె ఉదయ్ ప్రతాప్, వాసుదేవరావు, రమేష్, జ్వాలా నరసింహారావు, ప్రవీణ్‌కుమార్, గుత్తా వెంకటేశ్వర్లు, సుబ్బారావు, నంబూరి రామలింగేశ్వరరావు, మేకల నాగేందర్, రజినీరెడ్డి, మహేందర్ సింగ్, వెంకట్, మంద సరస్వతి, వీరవెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా విక్రయాల కోసం సబ్ సెంటర్లు..

నేలకొండపల్లి: రైతులకు యూరియా సరఫరా కోసం సబ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఏఓ రాధ తెలిపారు. మోటాపురం కేంద్రం వద్ద శంకరగిరితండా, మోటాపురం రైతులకు, రాజేశ్వరపురం వద్ద అమ్మగూడెం, రాజేశ్వరపురం రైతులకు, గువ్వలగూడెంలో ఆరెగూడెం, ఆచార్లగూడెం, గువ్వలగూడెం రైతులకు, ముజ్జుగూడెం కేంద్రంలో ముజ్జుగూడెం రైతులకు, నాచేపల్లి కేంద్రంలో చందాపురం, నాచేపల్లి వారికి, నేలకొండపల్లి కేంద్రంలో బైరవునిపల్లి, సదాశివాపురం, అనాసాగారం, ఆజయ్‌తండా, కొత్తకొత్తూరు, సింగారెడ్డిపాలెం, తిరుమలాపురం, నేలకొండపల్లి రైతులకు, రామచంద్రాపురం కేంద్రంలో సుర్దేపల్లి, రామచంద్రాపురం రైతులకు, చెన్నారంలో ఆ గ్రామ రైతులకు, బుద్దారంలో కొంగర, కట్టుకాచారాం, బుద్దారం రైతులకు, అప్పలనరసింహాపురంలో రాయగూడెం రైతులకు, చెరువుమాధారంలో రాజారాంపేట, చెరువుమాధారం రైతులకు, మంగాపురంతండా, పైనంపల్లిలో అక్కడి స్థానికులకు, బోదులబండలో కోరట్లగూడెం, బోదులబండ, కోనాయిగూడెం, బోదులబండ, మంగ్రాజుపల్లిలో కొత్తూరు, మంగ్రాజుపల్లి రైతులకు యూరియా అందించనున్నట్లు తెలిపారు.

‘సుంకం రద్దు రైతాంగానికి ఉరిబిగింపు’

రఘునాథపాలెం: భారతదేశ రైతాంగానికి మోదీ ప్రభుత్వం ఉరిబిగిస్తోందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, జిల్లా కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. సోమవారం మండలంలోని వీవీపాలెంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. దిగుమతుల సుంకాన్ని 11 శాతం తగ్గించడం రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే కేంద్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పెసర, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయకుండా వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. శ్రీరామనేని కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు శాఖమూరి శ్రీనివాసరావు, దొబ్బల వెంకటరావు, బానోత్ సోమల, ఎడ్లపల్లి శివరామ, సారె కృష్ణ, బానోత్ రంగా, శ్రీరామనేని కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పని భారంతో ప్రాణాలు తీయొద్దు



ప్రదర్శన నిర్వహిస్తున్న ఏఎన్ఎంలతో నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలపై పని భారం మోపి వారి ప్రాణాలను తీయొద్దని తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం(ఏఐటీయూసీ) రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. ఎన్‌సీడీతో పాటు ఆన్‌లైన్ యాప్‌లను రద్దుచేసి పని భారం తగ్గించాలని కోరుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యాన ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్యశాఖలో పేపర్ లెస్ ప్రోగ్రామ్స్ అంటూ మొబైల్ అప్లికేషన్స్ తీసుకొచ్చి 32 రకాల పనులు అప్లోడ్ చేయాడం సరికాదన్నారు. ఓ వైపు ప్రజల ఆరోగ్యంపై సర్వేలు, స్క్రీనింగ్‌లు.. మరోవైపు ఈ ఆన్‌లైన్ పనులతో ఇబ్బంది పడుతున్నందున వెంటనే ఈ విధానాన్ని రద్దు చేసి పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.జీ.క్లైమెంట్, జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మీనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు రావి శివరామకృష్ణలతో పాటు ఏఎన్ఎంలు, నాయకులు కృష్ణకుమారి, నాగమణి, సరోజ, ఎ.విజయలక్ష్మి, జయమ్మ, శైలజ, హేమ, సుగుణ, మంగమ్మ, భవాని, నిర్మల, శోభ, స్వాతి రెడ్డి, అభేదా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.